
సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
డిజిటల్
గురువారం, ఆగస్టు 22, 2024

WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342

- పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో తొలి డిజిటల్ ప్రైవేట్ ఆసుపత్రి
- సిరి హాస్పిటల్‌కు అనేక ప్రత్యేకతలు




# ఇకనుంచి డిజిటల్ 'సిరి'



నా తెలంగాణ, (సిరిసిల్ల) : మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ సేవలను ప్రారంభించింది. ప్రస్తుతం ప్రైవేటు వైద్య రంగంలో కూడా డిజిటల్ సేవలు ప్రామాణికం కానున్నాయి. ఈ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో తొలిసారిగా ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా డిజిటల్ వైద్య సేవలు అందించేందుకు సిరి హాస్పిటల్ ను ఎంపిక చేసింది. వైద్య సేవ రంగంలో గతంలోనే అనేక ప్రత్యేకతలు చాటుకుని ప్రజలకు చేరువైన సిరి వైద్యశాలలో ఆరోగ్యశ్రీ సేవలను అందించి ముందు వరసలో నిలిచింది. తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్ చికిత్సలు అందించేందుకు సిరి హాస్పిటల్ కు అవకాశం కల్పించింది. మెరుగైన వైద్య సేవలను అందించే వైద్యుల సేవానిరతి అన్ని వసతూలను కలిగి ఉండడం ద్వారా సిరి ఆసుపత్రికి అప్పట్లో తొలిసారిగా అవకాశం వచ్చినట్లు ఆసుపత్రి నిర్వాహకురాలు డాక్టర్ శోభారాణి తెలిపారు. జిల్లాలో తొలిసారిగా డిజిటలైజేషన్ కు సిరి ఆసుపత్రి ఎంపిక కావడం పట్ల డాక్టర్ శోభారాణి హర్షం వ్యక్తం చేశారు.






## సిరిసిల్ల 17వ బెటాలియన్‌లో
# వస్తువుల వేలం
## కమాండెంట్ శ్రీనివాసరావు

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : సిరిసిల్ల 17వ బిటాలియన్ లో పాత వస్తువులను వేలం వేయనన్నట్లు కమాండెంట్ శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దాపూర్ లోని 17వ బెటాలియన్ లో పాత పరుపులు, ఇనుప మంచాలు, వుడ్ సామాన్లు, ప్లాస్టిక్ సామాన్లు 27వ తేదీన 10:30 గంటలకు బెటాలియన్ హెడ్ క్వార్టర్ లో వేలం వేయనున్నట్లు తెలిపారు. వివరాల కోసం 87126 5570 లో సంప్రదించాలని కోరారు.



## సీఎం రిలీఫ్ ఫండ్
# చెక్కు అందజేత

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 34 వార్డుకు చెందిన ఓర్సు రోహిత్‌కు రూ.19500, ఓరుగంటి రాజామణికి రూ.16,500 సీఎం సహాయ నిధి నుంచి చెక్కులు రాగా స్థానిక కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ బాధితులకు బుధవారం అందజేశారు.




## జాతీయస్థాయి కరాటే పోటీల్లో సిరిసిల్ల చిన్నారుల ప్రతిభ

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** హర్యానా లో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో సిరిసిల్లకు చెందిన చిన్నారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. బుధ వారం మాస్టర్ అక్కనపల్లి వినోద్ వివరాలు తెలియజేశారు. ఆగస్టు 16, 17, 18 తేదీల్లో చండీగఢ్లో జాతీయస్థాయి కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా గవర్నమెంట్ తెలంగాణ రాష్ట్రం నుంచి 48 మంది పాల్గొన్నట్లు తెలిపారు. సిరిసిల్లకు చెందిన విద్యార్థులు 13 పథకాలు సాధించాలని తెలిపారు. పథకాలు సాధించిన విద్యార్థులను కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, కోడం విక్రమ్ అభినందించారు.




## దేవేందర్ నగర్ నుండి మహదేవపురం వెళ్లే రోడ్డు మార్గం గుంతలమయం

- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో రోడ్డు అధ్వానంగా మారడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** గుంతల రోడ్లతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ ఎంఆర్ఓ ఆఫీస్ సమీపంలో దేవేందర్ నగర్ నుంచి మహాదేవపురం కు వెళ్లే దారిలో గుంతలతో అధ్వానంగా మారిన రోడ్డు వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై ప్రయాణంలో నరకం కనిపిస్తుందని, వర్షం వస్తే రోడ్లు చిన్నపాటి చెరువుల్లో మారుతున్నాయని, ఎంత జాగ్రత్తగా వాహనం నడిపిన గోతిలో పడితే అంతే రోడ్లు ఎక్కడున్నాయో నీటిలో గుంతలు ఎక్కడున్నాయో తెలియక ప్రమాదాల బారిన పడుతున్నామని పలువురు స్థానికులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఆ గుంతల్లో మట్టి పోసే ప్రయత్నం కూడా చేస్తలేరని మట్టి వేయకపోవడంతో వాహనదారులు నాన్న అవస్థలు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నామన్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందిం చి రోడ్డు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# ప్రతిపక్షాల ట్రాప్‌లో పడొద్దు

- కన్ఫ్యూజన్ క్రియేట్ చేస్తారు..
- అధికారం పోయినా కేటీఆర్‌కు అహంకారం తగ్గలేదు..
- మనది రైతు ప్రభుత్వం
- రైతులను ఆదుకునే ప్రభుత్వం..
- రుణమాఫీ పై ఆందోళన చెందవద్దు
- రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసే భాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది
- సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయ అధికారులను కలవాలి
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ రాజేందర్ రావు



**నా తెలంగాణ, (కరీంనగర్) :** సాంకేతిక కారణాల వల్ల కొంతమందికి రుణమాఫీ లో ఆలస్యం జరుగుతున్నదని, అలాంటి వారికి రుణాన్ని మాఫీ చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. రెండు లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులకు ఇప్పటికే విడతల వారీగా వారి ఖాతాలో ప్రభుత్వం డబ్బులు జమ చేసిందని, మళ్లీ రైతులు రుణాలు తీసుకునేలా అవకాశం కల్పించిందని చెప్పారు. కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని, దీన్ని రైతులు గమనించాలని కోరారు. వారి ట్రాప్ లో రైతులు పడవద్దని, లేనిపోని కన్ఫ్యూజ్ క్రియేట్ చేసి మోసం చేస్తారని సూచించారు. వారి మాటలు నమ్మి ముందుకు రావద్దు అని, గత పదిహేనుల కాలంలో రైతులను నట్టేట ముంచిన ఘనత బీఆర్ఎస్ దేనని పేర్కొన్నారు. వారిని నమ్మితే నట్టేట ముస్తారని చెప్పారు.

గత పదేళ్లలో రైతులు రుణమాఫీ పేరిట ఆగం అయ్యారని, ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీతో రైతులకు న్యాయం చేస్తుంటే దాన్ని చూసి ఓర్వలేక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం లాగా లక్ష రుణ మాఫీకి పదేండ్ల సమయం తీసుకోలేదని, అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే ఇచ్చిన మాట తప్పకుండా రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేసిందని తెలిపారు. అధికారం పోయిన మాజీ మంత్రి కేటీఆర్ కు అహంకారం తగ్గడం లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం పై లేనిపోని ఆరోపణలు చేస్తూ రైతులను రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రుణమాఫీ కానీ రైతులు అందోళన చెందవద్దని సంభందిత క్లస్టర్ వ్యవసాయశాఖ అధికారుల దగ్గరకు వెళ్లి పత్రాలను ఇస్తే వారు పరిశీలించిన తర్వాత రుణమాఫీ అవుతుందని అన్నారు. ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని కాంగ్రెస్ పార్టీ నిరంతరం రైతుల పక్షాన ఉంటుందని వారి సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగుతుందని వెలిచాల రాజేందర్ రావు హామీ ఇచ్చారు.



# అందుబాటులో అన్ని వైద్య సేవలు

## హెల్త్ సబ్ సెంటర్ భవనానికి భూమి పూజలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**నా తెలంగాణ (బోయినపల్లి) :** ప్రజలందరికీ అందుబాటులో అన్ని వైద్య సేవలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. బోయినపల్లి మండలం కోరెం గ్రామంలో రూ. 20 లక్షలతో హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణానికి చొప్పదండి ఎమ్మెల్యే బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే నూతనంగా ఆసుపత్రులకు భవనాలు నిర్మిస్తుందని తెలిపారు. ప్రభుత్వ వైద్య దవాఖానల్లో అన్ని సేవలు కొనసాగుతున్నాయని, ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్ రావు, డీఎంహెచ్ఓ వసంతరావు, పంచాయతీరాజ్ అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.





## పర్యావరణం.. ప్రకృతి శోభితం

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** విఘ్నాలను తొలగించే నాయకుడు వినాయకుడు. ప్రజల తొలి పూజలు అందుకుంటున్న విషయం అందరికీ తెలిసిందే. ఇటీవల దేశవ్యాప్తంగా ప్రతి ఏటా జరుగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ఇతర రసాయనాలు పెద్ద ఎత్తున వాడడం వల్ల పర్యావరణం పై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్న మాట. పర్యావరణాన్ని కాపాడాలంటూ మట్టి ప్రతిమలనే పూజించాలని కోరుతూ పర్యావరణవేత్తలు కోరుతున్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రాలో పర్యావరణ ప్రేమికులు ప్రకృతిని కాపాడాలనే భావంతో మట్టి ప్రతిమలను పూజించడాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నారు. సిరిసిల్లలో పలువురు వ్యాపారులు వినాయక మట్టి ప్రతిమలను మార్కెట్లోకి తీసుకొస్తున్నారు. 5 ఇంచులు మొదలుకొని నాలుగు ఫీట్ల ఎత్తు వరకు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. తంగళ్ళపల్లి మండలం లో ఇంకాస్త పెద్దవైన వినాయక మట్టి ప్రతిమలు కూడా విక్రయిస్తున్నారు. ప్రస్తుతం సిరిసిల్ల మార్కెట్లోని గణేష్ నవరాత్రి ఉత్సవాల కోసం వివిధ ఆకృతుల్లో రూపాల్లో వినాయక ప్రతిమలు ప్రజలను ఆకర్షిస్తున్నాయి.

**పర్యావరణాన్ని కాపాడాలనే...**

పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రంగులు రసాయనాలు వాడి ప్రకృతిని కలుషిత చేయొద్దని ప్రజలకు అవగాహ న కల్పించడం కోసమే ప్రకృతికి నష్టం చేయని మట్టి ప్రతిమలు వాడాలని కోరుతున్నాం. భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడాలన్న మా సూచన పట్ల ప్రజలలో కూడా సానుకూలంగానే స్పందిస్తున్నారు. మట్టి ప్రతిమలను పూజించాలని కోరుతున్నాం.


**- ఎలిగేటి కృష్ణ, మట్టి వినాయక ప్రతిమల విక్రేత**

# మస్కట్‌లో చిక్కుకున్న కామారెడ్డి జిల్లావాసి

- విదేశాంగ శాఖ అధికారికి ఫిర్యాదు చేసిన బాధితుడి భార్య
- స్పందించిన జిల్లా కలెక్టర్, మస్కట్‌లోని ఇండియన్ ఎంబసీ

**నా తెలంగాణ, (కామారెడ్డి) :** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మద్దికుంటకు చెందిన యెల్డి ప్రభాకర్ గత మూడున్నర నెలలుగా ఓమాన్ రాజధాని మస్కట్ లో పని, జీతం, సరైన భోజనం, వసతి కూడా లేకుండా ఇబ్బందిపడుతున్న దీని స్థితి వెలుగులోకి వచ్చింది. టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి సహకారంతో బాధితుడు ప్రభాకర్ భార్య అనసూయ హైదరాబాద్ లోని విదేశాంగ శాఖ అధికారి ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ (పిఓఇ) కి మంగళవారం ఈమేరకు ఫిర్యాదు చేశారు. మస్కట్ బల్దియా లో రోడ్ క్లీనర్ ఉద్యోగం అని వాగ్దానం చేసిన ఏజెంటు తమ నుంచి రూ.60 వేలు తీసుకున్నాడు. మే 8న మస్కట్ కు చేరుకున్న ప్రభాకర్ ఎలాంటి పనిలేకుండా ఒక రూంలో విద్యుత్, నీటి సమస్యలతో కాలం వెళ్లదీస్తున్నాడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. కామారెడ్డి లో తమకు తెలిసిన వ్యక్తి ద్వారా రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ కు చెందిన సామ్ ట్రావెల్ సర్వీసెస్ అనే లైసెన్స్ రిక్రూటింగ్ ఏజెన్సీ ద్వారా వీసా, ఎమిగ్రేషన్ సేవలు అందించారని అన్నారు. ముంబయి నుంచి మస్కట్ చేరిన నాటి నుంచి ప్రభాకర్ ఇబ్బందులకు గురవుతున్నాడని, రిక్రూటింగ్ ఏజెన్సీపై, విదేశీ యజమానిపై తగిన చర్య తీసుకొని ప్రభాకర్ కు ఉద్యోగం కల్పించి తగిన న్యాయం చేయాలని అనసూయ విజ్ఞప్తి చేశారు.

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లోని 'మదద్' హెల్ప్ లైన వారు స్పందించి ఓమాన్ లోని ఇండియన్ ఎంబసీ ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు 'ఎక్స్' లో ట్వీట్ చేశారు. ఓమాన్ లోని ఇండియన్ ఎంబసీ సిబ్బంది ఒకరు బుధవారం ప్రభాకర్ కు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంబసీ నుంచి కాల్స్ చేస్తే కంపెనీ యాజమాన్యం, సబ్ కాంట్రాక్టర్ స్పందించడం లేదని తెల్పింది. కేసును లేబర్ కోర్టుకు ఫిర్యాదు చేసే అవకాశం ఉన్నది. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామారెడ్డి తహసీల్దార్ తమ సిబ్బందిని మద్దికుంట గ్రామానికి పంపి గల్ఫ్ బాధితుడు ప్రభాకర్ భార్య అనసూయ నుంచి వివరాలు సేకరించారు.


To
The Protector of Emigrants
(POE), Hyderabad, Telangana
Ministry of External Affairs, Govt of India

Date: 20.08.2024

**Subject: Telangana migrant Mr. Yeldi Prabhakar stranded in Muscat, Oman. He is suffering without duty and salary. No proper food and accommodation.**

I, Mrs. Yeldi Anasuya, W/o. Mr. Yeldi Prabhakar, Resident of H.No. 5-93, Village: Maddikunta, Mandal: Ramareddy, District: Kamareddy, Telangana State beg to state as follows.

My husband Mr. Yeldi Prabhakar, S/o. Mr. Yeldi Balaiah went to Muscat, Oman on 8th May 2024. He was promised a Baldia Cleaner (Road Outside Waste Collector) in Ethad Engineers Business, Muscat, Oman. We paid Rs.60,000 as recruiting service charges to the agent. Mr. Yeldi Prabhakar was not given duty. Not paying salary. No proper food and accommodation. Facing electricity and water problem in the accommodation.

Please find his details below.

Indian Passport No. U-8708013
Oman Civil ID No. 8927 5604
Mobile & WhatsApp: +968 7750 8369
Employer: Ethad Engineers Business
Sub-Contractor: Mr. Murthy +968 9451 8729

Our known person Mr Masool of Kamareddy +91 93973 10741 helped us to get this visa through a Jaipur, Rajasthan based licensed recruiting agency by name **Sam Travel Services** (ID No. RA-7310 Lic No. B-686/RAJ/PER/1000+/5/7310/2005) The recruiter having a branch office in Mumbai. Mr.Yeldi Prabhakar travelled from Mumbai to Muscat on 8th May 2024.

Kindly take action against the recruiter and the foreign employer. Save my husband Mr. Yeldi Prabkar and provide proper job, other facilities as promised.

Thanking you.
Yours Sincerely

R.T.I. of
Smt. Y. Anasuya

**(Mrs. Yeldi Anasuya)**
W/o. Mr. Yeldi Prabhakar, H.No. 5-93, Village:,Maddikunta, Mandal: Ramareddy, District: Kamareddy, Telangana State. Pin: 503 144 Mobile: +91 84648 44294

**Copy to:** Mr. Mandha Bheem Reddy, President, Emigrants Welfare Forum, Hyderabad. Mobile: +91 98494 22622 E-mail: mbreddy.hyd@gmail.com

MINISTRY OF EXTERNAL AFFAIRS





## జగిత్యాల జిల్లా టీఎస్ఎస్ ప్రచార ప్రధాన కార్యదర్శిగా

## డా.ప్రకృతి ప్రకాష్

**నా తెలంగాణ, (జగిత్యాల) :** తెలంగాణ సాంస్కృతిక సారధి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, నేడు జగిత్యాల సమీకృత కలెక్టర్ రేట్ కార్యాలయం ఆవరణంలో అందరు కలిసి ఏకగ్రీవంగా జగిత్యాల జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి, ఉద్యోగ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు, ఈ నూతన కమిటీలో, రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం, సుద్దాల గ్రామానికి చెందిన, ప్రకృతి ప్రేమికుడు,తెలంగాణ ఉద్యమ, తెలంగాణ సాంస్కృతిక సారథి రచయిత గాయకుడు , ప్రకృతి ప్రకాష్ ను జగిత్యాల జిల్లా, టి ఎస్ ఎస్, ప్రచార ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన జగిత్యాల జిల్లా సారధి కళాకారుల బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు జిల్లా కమిటీ ,జిల్లా గౌరవ అధ్యక్షులుగా పలిగిరి రాజేందర్, ఉపాధ్యక్షులుగా పంచిరి ప్రవీణ్, గౌరవ అధ్యక్షులుగా వేములవాడ మహిపాల్, సలహాదారులుగా ఎస్సీ మల్లిక్ తేజ, ప్రధాన కార్యదర్శిగా బోగే అశోక్, సహాయ కార్యదర్శిగా పంబాల రమేష్ కోశాధికారిగా లావుడ్య సురేష్ నాయక్, ప్రచార కార్యదర్శిగా ప్రకృతి ప్రకాష్ కార్యవర్గ సభ్యులుగా రామడుగు అశోక్ ,కారం రాజ్ కుమార్, దారంగుల రాజేశ్వరి ,కోట రమ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, జిల్లా కమిటీ ఏర్పాటు అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రచార ప్రధాన కార్యదర్శి ప్రకృతి ప్రకాష్ మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన జగిత్యాల జిల్లా సారధి కళాకారులు బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు ఎములవాడ మహి, సలహాదారులు మళ్ళీ తేజ , అధ్యక్షులు కలిగిరి రాజేందర్, ఉపాధ్యక్షులు పంచిరి ప్రవీణ్ కుమార్, సహాయక కార్యదర్శి పంబాల రమేష్ ,కోశాధికారి లావుడ్య సురేష్ నాయక్ ,కార్యవర్గ సభ్యులు రామడుగు అశోక్ ,కారం రాజ్ కుమార్ ,దారంగుల రాజేశ్వరి ,కోట రమ్య లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి రాష్ట్ర సాధనలో ప్రధాన భాగస్వామ్యమైన ఉద్యమ కళాకారులు ఈ సాంస్కృతి సారధి కళాకారులు గత పది సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు సామాజిక అంశాలపై గ్రామీణ ప్రాంతాలలో మరియు పట్టణ ప్రాంతాలలో ఆటపాట మరియు కళా ప్రదర్శన ద్వారా ప్రజలను చైతన్యం చేస్తున్నాము కళా ప్రేమికులు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆశీస్సులతో జీతాలు పెంపు కళాకారులకు జీతాలు సక్రమంగా వేయడం కళాకారుల్లో చాలా సంతోషాన్ని నింపింది ప్రజా పాలన పై ప్రజలను చైతన్యం చేస్తూనే సారధి కళాకారులకు ఉద్యోగ భద్రత గృహాలు ఆరోగ్య బీమా ఇతర సంక్షేమ కొరకు ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ప్రచార కార్యదర్శిగా ఎంతోకృషి చేస్తానని అన్నారు.

# 'ఎస్సీ వర్గీకరణ వద్దురా.. కలిసి ఉండడం ముద్దురా'

## కోటగిరిలో బంద్ ప్రశాంతం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** ఎస్సీ ఎవరికీరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్త భారత్ బంద్ పిలుపుమేరకు కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాల మహానాడు వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బంద్ చేపట్టారు. ఈ బంద్ కార్యక్రమం లో విద్యాసంస్థలు వ్యాపార సముదాయాలు మెడికల్ హోటల్ చిరు వ్యాపారస్తులు దుకాణాలను మూసివేసి బందుకు మద్దతు పలికారు. శాంతియుతంగా ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ బంద్ లో భాగంగా మాల మహానాడు అధ్యక్షులు సాయన్న మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ తీర్పును సుప్రీంకోర్టు ఇవ్వడం తో ఆ తీర్పును వ్యతిరేకిస్తూ ధర్నాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాల మాదిగ కులాల మధ్య చిచ్చుపెట్టి నరేంద్ర మోడీ చంద్రబాబు నాయుడు ఆడుతున్న నాటకమని మండిపడ్డారు. మాల మాదిగలు కలిసి ఉంటే రాజ్యాధికారం చేజిక్కించుకొని రాష్ట్ర ప్రభుత్వాలను పరిపాలిస్తారని భయం తో విడదీయడం జరుగుతుందని హెచ్చరించారు ఇప్పటికైనా వర్గీకరణ ఉపసంహరించుకోకపోతే రాష్ట్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. కోటగిరి పోలీస్ స్టేషన్లో ఎస్సైకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు మీర్జాపూర్ చిన్న సాయన్న ఉపాధ్యక్షులు కాలే సాయిలు, పుప్పల సైదయ్య అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు బ్యాగరి రాములు, జంగం సాయిలు పాలగంగారాం, మారుతి కొత్తపల్లి అంబేద్క ర్ సంఘ అధ్యక్షులు మారుతి సాయి సతీష్ కుమార్ శివ శంకర్ సాయిరాం సాయిబాబా, కొడిచర్ల ఈర వంత్ రావు రవి, పోతాంగల్ వీరేందర్, ఎత్తోండ క్యాం ప్ మొగులప్ప, సంజీవ్,తు కారం,శంకర్ సూరి, దోమలేడిగి గౌతమ్ రవి భీమావ్వ ఉత్తం, సోంపూర్ రాహు ల్, రాజేందర్, టాక్లి సత్యపాల్ ఆయా గ్రామాల అంబే ద్కర్ సంఘ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.






### నసురుల్లాబాద్ బంద్ సక్సెస్

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్త భారత్ బంద్ కు పిలుపు మేరకు నసురుల్లాబాద్ మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ బంద్ కు వ్యాపార సంస్థలు,విద్య సంస్థలు స్వచ్ఛందంగా మద్దతు తెలియజేశారు. శాంతి యుతంగా ర్యాలీ, ధర్నా నిర్వహించి పలు నినాదాలు చేశారు. కలిసుంటే ముద్దురా వర్గీకరణ వొద్దూరా అనే నినాదాలతో హోరెత్తించారు. ఇరువై పులా వందలాది వాహనాలు నిలిపివేయడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బాల సాయిలు ఉప అధ్యక్షులు గైని పోశెట్టి,శ్రీనివాస్.ప్రధాన కార్యదర్శి నిరడి లక్ష్మణ్ సోషల్ మీడియా శ్రీనివాస్, సలహాదారులు. నర్సింలు. సంగయ్య.సాయికుమార్ మహేష్ మండల నాయకులు మామిడి భూమయ్య ఉల్లెంగ కిరణ్ కుమార్ దుర్కీ శ్రావణ్ బొమ్మేన్ దేవ్ పల్లి లింగమయ్య.సంగెం సాయిలు. మీర్జాపూర్ బాలరాజు .హాజీపూర్ సంజీవ్ వివిధ గ్రామాల నుండి. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వారసులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.